# 77.26 శాతం పోలింగ్

## 13 నియోజకవర్గాల్లో నమోదు

- తేలిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్క
- ఓటు వేసింది 24,56,146 మంది
- 2018 ఎన్నికలతో పోలిస్తే పెరిగిన ఓటర్లు
- అయినా తగ్గిన ఓటింగ్ శాతం



ఓటు వేసేందుకు బారులు దీరిన ఓటర్లు

కరీంనగర్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా, శుక్రవారం పూర్తి స్థాయి లెక్క తేలింది. 2018లో జరిగిన ఎన్నికల్లో 79.45 శాతం నమోదు కాగా, ఈ సారి ఉమ్మడి జిల్లా పరిధిలోని 13 నియోజకవర్గాల పరిధిలో 77.26 శాతం ఓటింగ్ జరిగింది. గతంతో పోలిస్తే 2.19 శాతం తగ్గింది. 2018 ఎన్నికల సమయంలో 27,86,918 మంది ఓటర్లు ఉండగా, అప్పుడు 22,14,452 ఓటు హక్కు వినియోగించుకున్నారు. తాజా ఈ ఎన్నికల్లో 31,78,980 మంది ఓటర్లకు 24,56,146 మంది ఓటు వేశారు. అందులో ప్రధానంగా పట్టణ ఓటర్ల కంటే గ్రామీణ ఓటర్లే ఎక్కువగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇటు పురుషులను మించి మహిళలు ఓటు వేశారు. రెండు మూడు నియోజకవర్గాలు మినహా ప్రతి నియోజకవర్గంలోనూ వారే ఎక్కువగా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

### నియోజకవర్గాల వారీగా 2018, 2023 ఎన్నికల్లో పోలైన ఓట్ల శాతం

| నియోజకవర్గం | 2018 | 2023 |
|---|---|---|
| కరీంనగర్ | 68.18 | 63.23 |
| చొప్పదండి | 79.52 | 77.77 |
| మానకొండూర్ | 85.41 | 83.21 |
| హుజూరాబాద్ | 84.00 | 83.19 |
| హుస్నాబాద్ | 83.61 | 84.66 |
| జగిత్యాల | 78.28 | 75.42 |
| కోరుట్ల | 75.55 | 75.62 |
| ధర్మపురి | 79.86 | 79.01 |
| పెద్దపల్లి | 83.86 | 1.57 |
| రామగుండం | 71.75 | 68.71 |
| మంథని | 85.14 | 82.74 |
| సిరిసిల్ల | 80.57 | 77 |
| వేములవాడ | 80.41 | 78.43 |



జగిత్యాలలో ఓటువేసి సిరా చుక్కను చూపిస్తున్న యువతి



కోడలి సహాయంతో ఓటువేసేందుకు వస్తున్న వృద్ధురాలు

### నియోజకవర్గాల వారీగా మొత్తం, పోలైన ఓట్ల వివరాలు

| నియోజకవర్గం | మొత్తం ఓటర్లు | పోలైన ఓట్లు | మొత్తం పురుషులు | పోలైన ఓట్లు | మొత్తం మహిళలు | పోలైన ఓట్లు | ఇతరులు మొత్తం | పోలైన ఓట్లు | పోలైన మొత్తం శాతం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| కరీంనగర్ | 3,55,054 | 2,24,504 | 1,77,893 | 1,12,025 | 1,77,117 | 1,12,458 | 44 | 21 | 63.23 |
| చొప్పదండి | 2,32,990 | 1,81,194 | 1,13,050 | 85,538 | 1,19,933 | 95,655 | 7 | 1 | 77.77 |
| మానకొండూర్ | 2,21,613 | 1,84,413 | 1,08,846 | 91,497 | 1,12,766 | 92,915 | 1 | 1 | 83.21 |
| హుజూరాబాద్ | 2,49,558 | 2,07,609 | 1,21,809 | 1,02,194 | 1,27,743 | 1,05,410 | 6 | 5 | 83.19 |
| మొత్తం | 10,59,215 | 7,97,720 | 5,21,598 | 3,91,254 | 5,37,559 | 4,06,438 | 58 | 28 | 75.31 |
| జగిత్యాల | 2,31,468 | 1,74,584 | 1,11,720 | 78,920 | 1,19,728 | 95,651 | 20 | 13 | 75.42 |
| ధర్మపురి | 2,26,880 | 1,79, 271 | 1,11,172 | 83,567 | 1,15,702 | 95,704 | 6 | 0 | 79.01 |
| కోరుట్ల | 2,40,855 | 1,82,140 | 1,15,027 | 80,353 | 1,25,824 | 1,01,785 | 4 | 2 | 75.62 |
| మొత్తం | 6,99,203 | 5,35, 997 | 3,37,919 | 2,42,840 | 3,61,254 | 2,93,140 | 30 | 15 | 76.65 |
| పెద్దపల్లి | 2,54,266 | 2,07,397 | 1,26,046 | 1,03,686 | 1,28,212 | 1,03,709 | 8 | 2 | 81.57 |
| రామగుండం | 2,21,019 | 1,51,865 | 1,11,200 | 76,830 | 1,09,794 | 75,022 | 25 | 13 | 68.71 |
| మంథని | 2,36,442 | 1,95,635 | 1,16,707 | 97,062 | 1,19,716 | 98,565 | 19 | 8 | 82.74 |
| మొత్తం | 7,11,727 | 5,54,897 | 3,53,953 | 2,77,578 | 3,57,722 | 2,77,296 | 52 | 23 | 77.96 |
| సిరిసిల్ల | 2,44,426 | 1,88,202 | 1,19,663 | 90,110 | 1,24,756 | 98,088 | 7 | 4 | 77 |
| వేములవాడ | 2,22,232 | 1,74,315 | 1,06,890 | 78,280 | 1,15,331 | 96,024 | 11 | 11 | 78.43 |
| మొత్తం | 4,66,658 | 3,62,517 | 2,26,553 | 1,68,390 | 2,40,087 | 1,94,112 | 18 | 15 | 77.71 |
| హుస్నాబాద్ | 2,42,177 | 2,05,017 | 1,19,757 | 1,01,937 | 1,22,416 | 1,03,079 | 4 | 1 | 84.66 |
| ఉమ్మడి జిల్లా | 31,78,980 | 24,56,146 | 15,59,780 | 11,81,999 | 16,19,038 | 12,74,065 | 162 | 82 | 77.26 |

# కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి
- రాజన్నసిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, డిసెంబర్ 1: ఈనెల 3న జరిగే అసెంబ్లీ ఓట్ల కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని రాజన్నసిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కౌంటింగ్‌కు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఫలితాల రిపోర్ట్‌లను వెల్లడించాలని కోరారు. అధికారులు, సిబ్బంది తమకు నిర్దేశించిన విధులపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. జనరేటర్, నెట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లను నిబంధనల మేరకు భద్రపరచాలన్నారు. ఎమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, ఇంచార్జీ అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు, ఆనంద్‌కుమార్, మధుసూధన్, ప్రత్యేక ఉప కలెక్టర్ గంగయ్య, సీపీవో పిబి శ్రీనివాసచారి, డీపీవో రవీందర్, సూర్యప్రకాశ్, డీపీఆర్‌వో మామిండ్ల దశరథం, జిల్లా తేబర్ అధికారి రఫీ, ఈడీఎం శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంలకు ఈవీఎంలు

- కౌంటింగ్ సెంటర్ వద్ద కేంద్ర బలగాలతో మూడంచెల భద్రత

రామగిరి డిసెంబర్ 1: మండలంలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు ఈవీఎంలను తరలించామని పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం తరలింపు ప్రక్రియను రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు రాజేశ్‌సింగ్ రాణా,పెద్దపల్లి, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు శ్రీధరతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మంథనికి సంబంధించిన ఈవీఎంలను గురువారం రాత్రి, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాలకు సం బంధించిన ఈవీఎంలను శుక్రవారం ఉదయం తరలించి భద్రపరిచామని కలెక్ట ర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేశామని పేర్కొన్నారు. అలాగే ఈ నెల 3న జేఎన్టీయూలోని



రామగిరి: ఎన్నికల అధికారి కలెక్టర్ సమక్షంలో స్ట్రాంగ్ రూంను సీజ్ చేస్తున్న అధికారులు

ఆకాడమి బ్లాక్ -2లో కౌం టింగ్ జరగనున్న నేపథ్యంలో కేంద్ర బలగాలతో మూడంచెల భద్రత కల్పించామని చెప్పారు. స్ట్రాం గ్‌రూంలు, కౌంటింగ్ సెంటర్లను సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచామన్నారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు జే. అరుణశ్రీ సీహెచ్ మ ధుమోహన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194